## బిజెపిలో చేరిన ఢిల్లీ వసంత్



బిజెపిలో చేరిన ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీలోకి సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ చేరారు. హైద్రాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఢిల్లీ వసంత్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, చేరికల కమిటి చైర్మన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌లు పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు.

జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి పోటీ చేసి శాసన సభ్యు లుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న దృడసంకల్పంతో ఇటీవలే ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన విషయం పాఠకులకు విధితమే. బిఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో బిజెపి అవకా శం కల్పిస్తుందన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతోంది.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి దరఖాస్తులకు న్యాయం చేయాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డిఅర్‌ఓ నాగ రాజమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

## ఈ నెల 15న హుస్నాబాద్ నుంచి ఎన్నికల శంఖారావం!

**హుస్నాబాద్, అక్టోబరు9, ప్రభాతవార్త :** ఎన్నికల శంఖారావాన్ని మరోసారి హుస్నాబాద్ నుండి రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఈ నెల 15న హుస్నాబాద్ బహరంగభతో ఎన్నికలకు పోనున్నట్లు ప్రకటించారు. ఈ నేపధ్యంలో 2018లోనూ కెసిఆర్ హుస్నాబాద్ నుండే ఎన్నికల ప్రచారాన్ని ఆరంభించారు. ఈ మేరకు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమర్ స్పందిస్తూ ఇది తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం ఖాయమని తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటుకు తిరుగు ఉండబోదని సతీష్‌కుమార్ చెబుతున్నారు.

## మత్స్యకార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



మల్లన్నసాగర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎంపి, ఎమ్మెల్యే తదితరులు

**తొగుట, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** మత్స్యకార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టులో సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి ఉచిత చేప పిల్లలను వదిలి మాట్లాడారు. మల్లన్నసాగర్ వద్దంటూ అరోజు అడ్డుకున్న చేతులే ఈ రోజు గోదారమ్మకు హారతులు పడుతున్నాయని తెలిపారు. మల్లన్నసాగర్‌లో 27 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. సిఎం కెసిఅర్‌తో కృషి పట్టుదలతో జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో దుబ్బాక ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్ప వారి మాటలు నమ్మిమోసపొ వద్దన్నారు. అభివృద్ధికి బిఅర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబండి ఉందని సిఎం కెసిఅర్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. ఈ సందర్భంగా మల్లన్నసాగర్‌లో గోదారమ్మకు పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మల్లేశం, హరికృష్ణరెడ్డి, బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కొమురయ్య, జీడిపల్లి రాంరెడ్డి, బోదనం కనకయ్య, కలిమొద్దీన్, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహులు, వెంకటేశం, రాంరెడ్డి, యాదగిరి, ఉల్లెంగుల సాయి కుమార్, రాంరెడ్డి, మల్లారెడ్డి, అరుణ్‌కుమార్, రఘోత్తంరడెఇ, లక్ష్మణ్‌గౌడ్, చంద్రారెడ్డి, నర్సింహులు, యాదగిరి, వెంకటేశం, కనకయ్య, అనిల్, బాలరాజు, శ్రీనివాస్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఇలాకాలో రోడ్డెక్కిన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు



ముస్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

**గజ్వేల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌లో సోమవారం డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ముస్సిపల్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అంతకు ముందు ఐఓసి కార్యాలయానికి వెళ్ళి ఆర్డీఓ, గడా అధికారులకు వినతిపత్రం అందించి నేరుగా ముస్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ గత 7 నెలల క్రితం స్థానిక అధికారులు డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేశారని, అప్పటి నుండి అధికారులు, ప్రజాప్రతినిధులు కాలయాపన చేస్తూ ఇంత వరకు లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం అందించలేదని విమర్శించారు. గత 20 సంవత్సరాల నుండి పట్టణంలో ఇల్లు లేక కిరాయిలు కడుతున్నామని, ఎవరైనా అనారోగ్యంతో మరణిస్తే వారి అంత్యక్రియలను ఇంటి యజమానులు చేయనివ్వడంలేదని, సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత కనీసం పట్టా కాగితం కూడా ఇవ్వలేదని, అధికారులు ఇంత నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇలాకాలో డబుల్ బెడ్‌రూంలు అందించలేదు అంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. గజ్వేల్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు నిర్మించి సుమారు 5 సంవత్సరాలు కావస్తున్నా లబ్ధిదారులను ఎంపిక చేసి 7 నెలలు కావస్తున్నా ఎందుకు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి ముస్సిపల్ చైర్మన్ రాజమౌళిని పిలిపించి లబ్ధిదారులకు హామీ ఇవ్వడంతో శాంతింపచారు.

## ఆరోగ్య తెలంగాణయే సిఎం కెసిఆర్ లక్ష్యం

**గజ్వేల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ ఆసుపత్రిని, ముస్సిపల్ పరిధిలో వార్డుకో ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ముస్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్‌లు పేర్కొన్నారు. సోమవారం ముస్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఎస్సీ కాలనీలో ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్ ఆధ్వర్యంలో ముస్సిపల్ చైర్మన్ రాజమౌళి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ రహీం, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కిషన్‌రెడ్డి, కనకయ్య, మహేష్, ర్యాకం యాదగిరి, బక్కోళ్ళ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్లు రాజర్షిషా, ప్రశాంత్‌జీవన్‌పాటిల్, పాల్గొన్న అధికారులు

# ఎలక్షన్ కోడ్ కూసింది..

## మెదక్, సిద్దిపేట కలెక్టర్లు రాజర్షిషా, ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**మెదక్ రూరల్, అక్టోబర్9 ప్రభాతవార్త :** అసెంబ్లీ జనరల్ ఎలక్షన్లకు సంబంధించిన ఎలక్షన్ కోడ్ సోమవారం ఉదయం 12 గంటలకు జాతీయ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల తెలంగాణ రాష్ట్రంలో జరగాల్సిన ఎన్నికలకు సంబంధించి మెదక్ జిల్లాకు సంబంధించిన జిల్లా సమాచారాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరుల సమావేశంలో ఎలక్షన్ కోడ్‌కు సంబంధించిన పలు విషయాలను తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,34,900 మంది ఓటర్లు ఉండగా అందులో మెదక్ నియోజకవర్గంలో 2,14,118 మంది ఓటర్లు, నర్సాపూర్ నియోజకవర్గంలో 2,20,782 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ ఎలక్షన్లలో జిల్లా వ్యాప్తంగా 15,715 మంది మొదటి సారి తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 579 పోలింగ్ స్టేషన్లు ఉండగా అందులో 65 అర్బన్ కాగా 514 రూరల్‌లో పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. 319 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఉంచనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంట్రీ, ఎగ్జిట్, ఎలక్ట్రిసిటీ, ర్యాంప్, మూత్రశాలలు, త్రాగు నీరు ఖచ్చితంగా ఉండేటట్లు చూసుకుంటామని తెలిపారు. ఈ సారి కొత్తగా సీవిజిల్ మొబైల్ యాప్ ద్వారా ఏవైనా ప్రలోభాలకు గురి చేసినా, ఓటర్లను ప్రలోభాలతో ప్రభావితపరిచిన, మద్యం, డబ్బులు పంచడం లాంటివి ఎలక్షన్ కోడ్ నిబంధనలను ఉల్లంఘించే ఎలాంటి కార్యక్రమాలు చేసినా పై మొబైల్ యాప్ ద్వారా లైవ్‌లో ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. ఫిర్యాదు చేస్తే వంద నిమిషాల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసిన పేర్లను గుప్తంగా ఉంచుతామన్నారు. ఎన్నికల ఖర్చు మానిటరింగ్ అధికారులు ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక ఏఈవో ఉంటారని, ఒక నియోజకవర్గానికి మూడు టీమ్‌లు వీడియో సర్వైలెన్స్ చేస్తారని, వీడియో ద్వారా గమనించడానికి నియోజకవర్గానికి ఒక టీమ్ ఉంటుందని తెలిపారు. ఎలక్షన్ కోడ్‌లో ఫిర్యాదులు టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఒక నియోజకవర్గానికి చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఓటర్లలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే ఫారం-6 ద్వారా ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవచ్చని, ఏమైనా తప్పుడు ఉంటే ఫారం-8 ద్వారా సరిచేసుకోవచ్చన్నారు. ఎన్నికల్లో పాల్గొనే పార్టీలన్నీ ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించరాదని, జిల్లా కేంద్రంగా ఇద్దరు అడిషనల్ కలెక్టర్లు ఇంచార్జులుగా ఉంటారని, మండలానికి ఒకరు చొప్పున ఎంపీడీవోలు నోడల్ ఆఫీసర్లు పని చేస్తారన్నారు. అన్ని పార్టీలు తమ తమ ప్రచారాలకు ప్రభుత్వ ఆస్తులను వాడుకోరాదని తెలిపారు. ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చు 40 లక్షల రూపాయలకు మించరాదని తెలిపారు. వచ్చే నెల నవంబర్ 3వ తేదీన ఎలక్షనన గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుందని, నామినేషన్లు నవంబర్ 10వ తారీఖు వరకు స్వీకరిస్తారని, 13న స్క్రూటినీ, 15వ తేదీన నామినేషన్ విత్‌డ్రాలు ఉంటాయని, నవంబర్ 30న ఎలక్షన్ ఉంటుందని, డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారని, మొత్తానికి డిసెంబర్ 5వ తేదీ లోపు ఎలక్షన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి ఎన్నికల కోడ్ అమలు

### ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తాం : కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 9 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రశాం త్‌జీవన్‌పాటిల్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో సీపీ శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి విలేకరు లతో మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమ లులో ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబరు 3న నోటిపికేషన్ విడుదల అవుతుందన్నారు. నవంబర్ 3 నుంచి నామి నేషన్లు స్వీక రించడం జరుగుతుందన్నారు. 10 వరకు నామినేషన్లు స్వీ కరించి 11న పరిశీలించడం జరుగు తుందన్నారు. 30న ఎన్నికలు నిర్వ హించి డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయంలో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1950, కంట్రోల్ రూమ్ ఎన్‌జిఅర్‌ఎస్, సి- విజిల్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుం దన్నారు. క్వాలిటీ రెస్పాన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీల ఫోటోలను 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను గోడలపై రాతలను 48 గంటల్లో తొలిగించాలన్నారు. పొలిటికల్ ప్రకటనలు ఎంసీఎంసీ ద్వారా అనుమతి తీసుకొని మాత్రమే వేయాలన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సీపీ శ్వేత మాట్లాడుతూ జిల్లాలో 28 లైసెన్స్ గన్స్‌లను ఈనెల 16లోపు సమీప పోలీసు స్టేషన్లలో అందజేయాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగా నే తిరిగి అందజేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెడుతామన్నారు.

# కాంగ్రెస్ మాయ మాటలు నమొద్దు

## మంత్రి హరీష్‌రావు



అంబేద్కర్ భవన కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రానికే అదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లా మహిళా సమైక్య భవనం నిర్మించుకున్నామని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో సోమవారం ప్రభుత్వ వృద్దాశ్రమం, మహిళా ప్రాంగణం, జిల్లా మహిళా సమాఖ్య భవనంలను అయన ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేటలో మహిళల్లో బాలల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో భరోసా, సఖి, ఉమెన్స్, వర్కింగ్, హాస్టల్, బాల రక్ష భవన్‌లను ఏర్పాటు చేసి పక్క భవనాలను నిర్మించుకున్నామన్నారు. వృద్దాశ్రమంలో తల్లిదండ్రులను పట్టించుకొని వయవృద్దులను చూసుకోవడం జరుగుతుం దన్నారు. దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందని దీని వెనక 9 యేండ్ల కష్టం ఉందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో సాగునీరు గోస తీరిందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపొవొద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. త్వరలోనే సిఎం కెసిఅర్ పింఛన్ దారులకు తీపి కబురు అందించనున్నానరని తెలిపారు. బిజెపి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించడానికి సిఎం కెసిఅర్ అలోచన చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇరుకోడులో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించారు.

### అంబేద్కర్ భవన కమర్షియల్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల బిజెఅర్ చౌరస్తా సమీపంలో రూ. కోటితో నిర్మించ తలపెట్టిన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ భవన కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పోరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ముస్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీఅనంద్, గ్యాదరి రవీందర్, వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, బిఅర్‌ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, మాల సదర్ సంఘం కుల పెద్ద మనుషులు, యువత, మహిళలు పాల్గొన్నారు.



చేర్యాలలో టవర్‌ఎక్కి నిరసన తెలుపుతున్న జేఏసి నాయకులు

## రెవెన్యూ డివిజన్ చేయాలని సెల్ టవర్ ఎక్కిన జేఏసి నాయకులు

### టవర్‌పైనే మూడు గంటలపాటు హల్‌చల్

**చేర్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసి నాయకులు అందె అశోక్, తాడెం ప్రశాంత్, బోయిని మల్లేశంలు సోమవారం మండల కేంద్రంలోని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఆరు ఏండ్లుగా జేఏసి నాయకుల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత 29 రోజులుగా జేఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అడగని చోట రెవెన్యూ డివిజన్ కేంద్రాలుగా చేస్తున్న ప్రభుత్వం, అడిగి, ఉద్యమాలు చేస్తున్న చోట ప్రభుత్వం కన్నెత్తికూడా చూడటం లేదన్నారు. ఈ ప్రాంత అధికార పార్టీ నాయకుల వల్లే చేర్యాల రెవెన్యూ డివిజన్ కాలేకపోతుందని, రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని మండిపడ్డారు. సుమారు మూడు గంటలపాటు టవర్‌పై హల్ చల్ చేయడంతో ఘటన స్థలానికి పోలీసులు, తహాశీల్దారు రాజేశ్వర్‌రావు చేరుకుని నచ్చచెప్పడానికి ప్రయత్నించిన వినకపోవడంతో తహాశీల్దారు ఆర్డీవోకు ఫోన్ చేసి జేఏసి నాయకులతో మాట్లాడించిన అనంతరం టవర్‌నుంచి దిగివచ్చారు.

### రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

స్థానిక అంగడి బజారులో చేర్యాల రెవెన్యూ డివిజన్ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న నేపధ్యంలో చేర్యాలను రెవె న్యూ డివిజన్ ప్రకటించముందే ఎన్నికల నోటిఫికేషన్ వెలు వడటంతో సోమవారం జేఏసి నాయకులు అందె బీరయ్య, ఒగ్గురాజు, రామగళ్ళ నరేష్, పుల్లణి వేణుల ఆధ్వర్యంలో జనగామ-సిద్దిపేట రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటించక ఈ ప్రాంతానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఓట్ల కొరకు ప్రాంత ప్రజలను ఏం మొకం పెట్టుకుని అడుగుతారని ప్రశ్నించారు. ఈ నాలుగు మండలాల ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పితిరుతారని వారు హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం సభ్యులు

**వర్గల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండలకేంద్రంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హరికిరణ్ కుమార్‌కు మండల రెడ్డి సంఘం ప్రతినిధులు పలువురు గ్రామస్తులతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గల్‌లోని శ్రీ విద్యా సరస్వతి ఆలయ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మిస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన తహసీల్దార్ అక్రమ నిర్మాణాలను పరిశీలించి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జూటా వాగ్ధానాలతో మోసం చేస్తున్న కెసిఆర్

## మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** జూటా వాగ్ధానాలతో తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేసేందుకు ముఖ్యమంనరతి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆరోపించారు. వస్తున్నా మీ కోసం... కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రాయిపల్లి(డి), అల్గోల్, దిడిగి, బూర్దిపాడ్, తుంకుంట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చంద్రశేఖర్ పాల్గొని ప్రజలకు పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్ల, నిధులు, నియామకాలు అంటూ ప్రచారం చేసి తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణను కాంగ్రెష్ నాయకురాలు సోనియా గాంధీ ఇస్తే తన స్వార్ధ రాజకీయాలు, కుటుంబ పాలన కోసం చేసిన హామీలను మరిచిపోయిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇస్తూ మరో మారు తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కేసిఆర్ కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో చేసిన హామీలను అమలు చేశారా అని నిలదీశారు. రాష్ట్రంలో 5వేల పాఠశాలలు మూ తపడ్డాయని, 10వేల మద్యం దుకాణాలు తెరుచుకున్న విషయం వాస్తవం కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై (మమిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, 5వందలకు గ్యాస్ సిలెండర్, రేషన్‌కార్డు కల్గిన మహిళలకు 2500 రూపాయలు,, రైతు బంధు 15వేల రూపాయలు, ఆసర పెన్షన్ 4వేల రూపాయలు, ఇల్లు కట్టుకునేందుకు 5లక్షల రూపాయలు) ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సుద్, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిపి ప్రియాంక గుండారెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, అశోక్, అప్పారావు, హర్షద్ పటేల్, ఎండి ఖాజా మియా, అక్బర్ హుస్సేన్, ముల్లానీ, సర్పంచ్ జ్యోతి మోహన్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



అల్గోల్ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

### బిఆర్‌ఎస్‌కు పట్టణ అధ్యక్షుడి రాజీనామా

బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్ రాజీనా మా చేస్తూ రాజీనామా పత్రాన్ని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ బేవరిస్ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్‌కు అందచేశారు. తన రాజీనామ వెనుక ఎలాంటి అసంతృప్తి లేదని, వ్యక్తిగత కారణాలతోనే పదవికి రాజీనామా చేసినట్లు సయ్యద్ మోహియొద్దిన్ వివరించారు. గత శాసన సభ ఎన్నికల్లో కొనింటి మాణిక్‌రావు గెలుపు కొరకు తన వంతు కృషి చేశానని గుర్తు చేశారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో మాణిక్‌రావు 50వేల ఓట్ల మెజార్టీతో రెండవ మారు శాసన సభ తలుపులు తట్టడం తథ్యమని సయ్యద్ మోహియొద్దిన్ జోస్యం చెప్పారు.

# జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఎమ్మెల్యే దానం పర్యటన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సోమవారం జూబ్లీహిల్స్ డివిజన్‌లో విస్తృత పర్యటన చేసి పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బసవతారక నగర్, బాల్‌రెడ్డినగర్, వినాయక నగర్, దుర్గ భవాని నగర్, భగత్‌సింగ్ కాలనీ, జ్ఞానిజైల్‌సింగ్ నగర్, బీజెఆర్ కాలనీ రోడ్ నెంబర్ 46, అంబేద్కర్ నగర్ రోడ్ నెంబర్ 9 తదితర బస్తీలలో భారీ ఎత్తున డ్రైనేజీ లైన్, వాటర్ లైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దానం శంకుస్థాపన చేశారు. స్వల్ప అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే దానం నాగేందర్ డివిజన్‌లో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం విశేషం. ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన వెలువడక ముందే అభివృద్ధి పనుల పర్యటనను ముగించటం మరో విశేషం. స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కిరణ్, రమణ, రాము, ఎల్లయ్య, శ్రీనివాస్, వెంకట స్వామి, పద్మ, యాదగిరి, అశోక్, కిరణ్, నగేష్, సాగర్, అబ్దుల్‌గని, సంపంగి, ఓర్సు శీను, సుధాకర్‌రెడ్డి, దామోదర్ నర్సు బాల్‌రెడ్డి, నక్కరాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

**హెచ్ఎంఎస్ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి, టీఆర్ఎస్‌కేవీ ప్రధాన కార్యదర్శి ఈ.పెద్దిరెడ్డి**



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న హెచ్ఎంఎస్ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: సూపర్‌మాక్స్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హెచ్ఎంఎస్ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి, టీఆర్ఎస్‌కేవీ ప్రధానకార్యదర్శి ఈ.పెద్ది రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సూపర్ మ్యాక్స్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వారు హాజరై మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర కలిగిన సూపర్‌మాక్స్ కంపెనీ మూతపడటం దురదృష్టకరమని అన్నారు. సూపర్‌మాక్స్ యాజమాన్యం కార్మికులకు వేతనాలు చెల్లించలేమని చెప్పటంతో 16 నెలల నుండి వేతనాలు లేక కార్మికులు ఈరోజు రోడ్డు మీదకు రావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీకి 1978లో ఏపీఐసీఎల్ నుండి 15 ఎకరాలు, ఏపీఐసీసీ 1986 ఐదు ఎకరాలు ల్యాండ్ వచ్చింది కాబట్టి, దానిని అమ్మి సెటిల్ చేస్తామని యాజమాన్యం చెప్పటం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా కాలయాపన జరుగకుండా ప్రిన్స్‌పల్ సెక్రటరీ దీనిని కన్వెర్షన్ దిశగా తీసుకుపోతే కాస్త డబ్బులు ఎక్కువ వస్తాయని, దానివల్ల కార్మికులకు మంచి వేతన ఒప్పందం జరిగే అవకాశం ఉందని అన్నారు. కార్మికుల సమస్యను మళ్లీ వారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సెటిల్‌మెంట్ అయ్యేవిధంగా, కార్మికుల జీవితాలలో వెలుగు నింపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు జే.మల్లిఖార్జున్, సూపర్‌మాక్స్ కార్మికులు హాజరయ్యారు.

# జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అండగాఉంటాం: పవన్‌రెడ్డి



దత్తాత్రేయ కుమార్తెకు చెక్కు అందజేస్తున్న బిజెపి సీనియర్ నాయకుడు బి.పవన్‌రెడ్డి, చిత్రంలో హారిణి, డాక్టర్ లావణ్య

హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త : సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రముఖ వ్యాపారవేత్త, బిజెపి సీనియర్ నాయకుడు బి.పవన్‌రెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దత్తాత్రేయ చిన్న కుమార్తె హారిణి మెడిసిన్ విద్యా పూర్తి చేయడానికి పవన్‌రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం బర్కత్‌పురలోని తన కార్యాలయంలో పవన్‌రెడ్డి సతీమణి బి.హారిణి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లావణ్యల సమక్షంలో ఆయన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌రెడ్డి మాట్లాడుతూ మరికొంత మంది దాతలు నుంచి కూడా దత్తాత్రేయ కుటుంబానికి సహాయం అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కష్టపడి చదివి ఉత్తమ వైద్యురాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా హారిణిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జూలూరు పుండరీ చారి, ఏ.మహేందర్, దేశపాక స్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ కార్పోరేషన్‌లో కమ్యూనిటీహాళ్ల ప్రారంభం



బండ్లగూడలో కమ్యూనిటీహాళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో సోమవారం నాలుగు కమ్యూనిటీహాళ్లను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్లతో కలిసి మేయర్ ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికల వేళ ప్రజల మధ్యకు వచ్చే వాళ్లకు ఓటుతో పోటు పొడవాలని సూచించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులమంతా కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకొని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, సీనియర్ నేతలు ఖాజా, గోపాల్, పాపయ్య యాదవ్, రాజిరెడ్డి, హరికృష్ణ, సుమన్‌గౌడ్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సాగర్‌గౌడ్, అస్లాం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు అనుహ్య స్పందన

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధనా కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**



ఇంటింటి ప్రచారంలో నిర్వహిస్తున్న కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి అభయ హస్తం పేరుతో నిర్వహిస్తున్న 5వ రోజు ప్రచారంలో భాగంగా సోమవారం అమీర్‌పేట డివిజన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికి వెళ్ళిప్రతి ఆడపడుచుకు అర్థమయ్యేలా ప్రచారం చేస్తున్నట్లు ప్రకటించారు. అవినీతి రహిత పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సామాన్య ప్రజలకు అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమవుతుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌నాయక్, మహ్మమద్ ఆజం, వినోద్‌సింగ్, దేవేందర్‌సింగ్, రాజేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పాదయాత్రను అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు..** తమ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావద్దని ప్రచారం చేయొద్దని ఇక్కడి నుండి తక్షనమే వెళ్ళిపోవాలని వారించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అక్కడున్న నాయకులను వెళ్లగొట్టే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్ వాళ్లు కూడా నినాదాలు చేశారు.

# 53 సెకన్లలో జాతీయ గీతాన్ని అలపించిన అంజనకు 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



అంజనను అభినందిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: అజాదీ-కా-అమృత్ మహోత్సవాల్లో భాగంగా బోయిన్‌పల్లికి చెందిన 7వ తరగతి విద్యార్థి డి.టి.అంజన పిల్లన గ్రోవి (ఫ్లుట్)పై జాతీయ గీతం జనగణమణను 53 సెకన్లలో అలపించినందుకు 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్' లో చోటు దక్కింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ విద్యార్థి అంజన, ఆమె తల్లిదండ్రులు ధీరజ్‌కుమార్, సాయిమాధురిని అభినందించి, అశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అంజన భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, రివార్డులు సాధించి రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

# విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సు 61 ఏళ్లకు పెంచాలి

**టి-జెఏసి చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం డిమాండ్**

సైఫాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దినదినం అధ్వాన్నంగా తయారైందని, ఉన్నత విద్యను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికోదిలేసిందని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి) ఆరోపించింది. విశ్వవిద్యాలయాల అధ్యాపకులు తమ సమస్యలు పరిష్కారం కోసం ఆనేక విధాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని జెఎసి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం విమర్శించారు. సోమవారం బషీర్‌బాగ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు తమ పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచిందని, వారికి హెల్త్ కార్డులు ఇవ్వడం కూడా మంచిదేనని, కాని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సు పెంపు విషయంలో ఏలాంటి నిర్ణయిం తీసుకోకపోవడం అశ్చర్యానికి గురిచేస్తున్నదన్నారు.

# సామాజిక వేత్తకు భారత్ ఐకాన్ నేషనల్ ఆవార్డు



జాతీయ పురస్కారాన్ని అందుకుంటున్న ఒయూ విద్యార్థి డా. కుంట సురేష్

తార్నాక, అక్టోబర్ 9 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల పిహెచ్‌డీ డాక్టరేట్ పొందిన డా.కుంట సురేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. జర్నిలిజం, విద్యారంగంలో కొంతకాలంగా విశేస సేవలందిస్తున్న డా. కుంట సురేష్ సేవలను గుర్తించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా అందించే భారత్ ఐకాన్ నేషనల్ ఆవార్డును అందజేశారు. డా.కుంట సురేష్ ఒ.యూలో ఏబీవీపి నేతగా విద్యారంగ సమస్యలపై గలమెత్తాడంతో పాటు ప్రత్యేక తెలంగాణ కోసం పొరాడారు. సామాజిక స్పృహతో స్ఫూర్తి వంతమైన సేవలందించడంతో పాటు వివిద పత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు. ఈ ఆవార్డు రావడం తనకు ఎంతో గర్వంగా సంతోషంగా ఉందని డా.సురేష్ పేర్కొన్నారు. ఇక ముందు ఇదే స్ఫూర్తితో మరింత సేవా దృక్పదంతో తన సేవలను కొనసాగిస్తానని చెప్పారు.

# కేంద్ర పథకాలను ఉపయోగించుకోవాలి



కార్పోరేటర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట అక్టోబరు 9,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పేదలకు,యువత.మహిళలు ఉపయోగించుకోవాలని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ పాన్ బజార్ లోని కార్పోరేటర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం పేదలు, యువతకోసం అందుబాటులోకి తీసుకొచ్చిన పథకాలపై కార్పోరేటర్ అవగాహన కల్పించారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారి కాళ్ల మీద వారు నిలబడి ఆర్థికంగా ముందడుగు వేసేందుకు ఇది చక్కటి అవకాశం అన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్,రాధికా దేశ్ పాండే,చీరె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాటేదన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియం ప్రారంభత్సోవంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

# అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: హమాలీబస్తీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, బస్తీ వాసులు అంగీకరిస్తే పనులు చేపడతామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం మంత్రి బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో పర్యటించి రూ. 1.52 కోట్ల రూపాయల విలువైన 7 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా హమాలీబీస్తీలో రూ. 18లక్షల రూపాయలతో వ్యాయంతో చేపట్టనున్న సివరేజి పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని కోరగా హమాలీ బస్తీ వాసులు పనుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని చెప్పారు. కాని బస్తీవాసులు ముందుకు రాని కారణంగా పనులు చేపట్టలేకపోతున్నామని అన్నారు. బస్తీ వాసుల మధ్య సఖ్యత లేని కారణంగానే ఈ సమస్య అని తెలిపారు. బస్తీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన వలన బస్తీ వాసులకు ఎంతో మెలు జరుగుతోందని అన్నారు. ఇక్కడ ఉచితంగా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. పేద ప్రజల కోసం పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన వారు చేయలేని అభివృద్ధి పనులు తెలంగాణ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు.

**ఐడీహెచ్ కాలనీలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు శ్రీకారం**

దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యాక్రమానిని ఐడీహెచ్ కాలనీలోనే బీజం పడిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కాలనీలో రూ. 16లక్షలతో చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించిన అనంతరం స్థానికులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి సరైన సౌకర్యాలు లేక, ఇరుకైన ఇండ్లలో నివసిస్తున్న పేద ప్రజల దీనస్థితిని చూసి ఛలించిన ముఖ్యమంత్రి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అనుకున్నట్లుగానే ఇక్కడి ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చినట్లు, అప్పటి నుంచే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల స్కీం ప్రారంభం అయినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# కాన్షీరాంకు నివాళ్లర్పించిన బీఎస్పీ నేతలు

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: కాన్షీరాం 17వ వర్ధంతి సందర్భంగా బీఎస్పీ భోలక్‌పూర్ డివిజన్ నాయకులు నివాళులర్పించారు. సోమవారం కాన్షీరాం వర్ధంతిని పురస్కరించుకుని ముషీరాబాద్ నియోజకవర్గం నుండి బీఎస్పీ నేతలు ర్యాలీగా బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంకు తరలివెళ్లారు. అనంతరం అక్కడ నిర్వహించిన కాన్షీరాం వర్ధంతి సభలో వారు పాల్గొని కాన్షీరాం చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి పి.నరేందర్, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి పి.బాలరాజు, క్రిస్టల్ మైనార్టీ కన్వీనర్ ఎల్లి శాంసంగ్, జిలాన ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాసన, మహిళా కన్వీనర్ చైతన్య సింగ్, నాయకులు పి.వై.పరమేశ్వర్, రహీంభాయ్, ఎం.భాస్కర్ రాజు, విశ్వ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధమిక స్థాయి నుంచే విద్యార్థులకు విలువలు నేర్పించాలి

**అఖిల భారత సామాజిక వికలాంగుల హక్కుల కార్యకర్త,రచయిత పండిట్ వికాస్ శర్మ**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పండిట్ వికాస్ శర్మ

బేగంపేట అక్టోబరు 9,ప్రభాతవార్త: విధ్యార్థులకు ప్రాధమిక స్థాయి నుంచే విలువలు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అఖిల భారత సామాజిక వికలాంగుల హక్కుల కార్యకర్త, రచయిత పండిట్ వికాస్ శర్మ అన్నారు. సోమవారం దేవనార్ అంధుల పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రేమ భావం కలిగి ఉండాలని,ఆయన పిలుపునిచ్చారు.దేవనార్ అంధుల పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి వికాసశర్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.విద్యార్థులకు విద్యతో పాటు దేశ భక్తిని కూడా పెంపొందించేలా చూడాలని,సమాజం పట్ల ప్రేమ అనురాగాలు కల్గి ఉండేలా చూడాలన్నారు. భారత దేశంలో దివ్యాంగుల కోసం అనేక వసతులు,హక్కులు ఉన్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సాయిబాబా గౌడ్, కరస్పాండెంట్ జ్యోతి గౌడ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్‌కే భగవాన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అమోఘం



ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేస్తున్న భగవాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 9, ప్రభాతవార్త : పిఎస్ఆర్‌కె భగవాన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ప్రముఖ వక్తలు అభి ప్రాయపడ్డారు. ఆదివారం సాయంత్రం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతంలోని జువెల్ అపార్ట్‌మెంట్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఉంగరాల రాజు (పిఎస్ఆర్‌కె భగవాన్ సోదరుడు) జయంతి సందర్భంగా స్వగ్రామమైన కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం బాలాంతరం గ్రామంలో గల ప్రభుత్వం పాఠశాలకు పది ల్యాప్‌ట్యాప్‌లు ఉచితంగా అందజేశారు. ముందుగా ఉంగరాల రాజు చిత్రపటానికి టిఎస్ఆర్‌కె భగవాన్‌తో పాటు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చివరకు హైదరాబాద్‌లో స్థిరపడ్డ పుట్టిన గ్రామాన్ని గౌరవిస్తూ ఆ గ్రామంలో విజ్ఞాన కుసుమాలు వెదజల్లాలని సమాజంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో పిఎస్ఆర్‌కె భగవాన్ కుటుంబం చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతం అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, అడ్డాల వెంకట రత్నం, అశోక్‌కుమార్, హెచ్ఎన్‌మూర్తి, సాంబయ్య, ఐడిపిఎల్ నారాయణరావు, ఎల్‌రాజా, సమ్మెట ప్రసాద్, బిల్డర్ తిరుమలరావు, పిఎస్ఆర్‌కె భగవాన్ ధర్మపత్ని సత్యకుమారి, దివంగత ఉంగరాల రాజు ధర్మపత్ని రాజ్యలక్ష్మీ, కుమారుడు కౌశిక్ పాల్గొన్నారు.

# ఎక్కువ సీట్లుఇచ్చిన పార్టీకే మద్దతిచ్చి గెలిపించుకుంటాం

**తెలంగాణ మనముదిరాజ్ మహాసభ**



సమావేశంలో మాట్లాడున్న చొప్పరిశంకర్ ముదిరాజ్,కరుణాకర్, సంతోష్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 9,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక సీట్లు ఇచ్చిన పార్టీకి మద్దతిచ్చి గెలిపించుకుంటామని మనముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోళ్ల కరుణాకర్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వమించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ విజయంతమైందని దానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్‌లను బిసి ఏలో కొనసాగించాలని అందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2009 నాడు ఇచ్చిన జీవోనెంబర్ 15ను యధావిధిగా అమలు చేయాలన్నారు. అలాగే మత్స్య శాఖలో కొత్తసభ్యత్వాలు, కొత్తసొసైటీలును రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని అలాగే మత్సకార సంఘాల్లో 18ఏళ్లు దాటిన ముదిరాజ్‌కులస్తులకు సభ్యత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు.. అంతేకాకుండా రాష్ట్రంలోని నీటిప్రాజెక్టుల్లో మల్టీనేషన్ కంపెనీలతో సోలార్ ప్లాంట్స్‌కు కేజీ కల్చర్ పెట్టి మత్స్య కారులకు ఉపాధి లేకుండా చేసిన ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మద్దెల సంతోష్, బొమ్మరబోయిన రాజు ముదిరాజ్, సంపత్ ముదిరాజ్, రవికుమార్, జగన్మోహన్,కటిక రాము పాల్గొన్నారు.



తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న రామకృష్ణ

# తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

కంటోన్మెంట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు ఇంటింటికి తాగునీరు ఇస్తామని హామీలు ఇచ్చిన కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రి అయినా కాని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతానికి మాత్రం నేటికి సరిపడా నీళ్లు ఇవ్వడం లేదని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలకు చాలినంత నీళ్ళు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్‌కు మాత్రం ఇవ్వకపోవడం వివక్షను ప్రదర్శిస్తున్నారని అన్నారు. 5వ వార్డు వెస్ట్ మారేడ్‌పల్లి సంజీవయ్యనగర్, సెకెండ్ లక్ష్మీనగర్ ప్రాంతాల్లో వాటర్ పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో మల్లికార్జున్ ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# శాంతితోనే అభివృద్ధి సాధ్యం

**చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్**



చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్‌ను పీస్ కమిటీ ప్రతినిధులు సన్మానిస్తున్న దృశ్యం

చార్మినార్,అక్టోబరు 9 ప్రభాతవార్త : శాంతితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు.శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగిన సందర్భంగా సోమవారం ఆసిఫ్‌నగర్ పీస్ కమిటీ ప్రతినిధులు మహ్మద్ అబ్దుల్ ఖాలీద్,మహ్మద్ ముజాహిద్,మహ్మద్ షాహిద్,మహ్మద్ అంజార్‌లు కలిసి చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్‌ను శాలవు కప్పి సన్మానించారు.శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎసిపి రుద్ర భాస్కర్ కోరారు.ఈ కార్యక్రమంలో పీస్ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న ప్రభుత్వం



కార్యక్రమంలో పాల్గొన్న మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ

చార్మినార్,అక్టోబరు 9 ప్రభాతవార్త : పాతబస్తీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ అన్నారు.పాతనగరానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులైన మాధవి అనే మహిళను సోమవారం మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాదాకృష్ణ శాలువ కప్పి,ఆమెకు ముఖ్యమమంత్రి కేసిఆర్ చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలిపారు. పాతబస్తీలోని ఎంతో మంది నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజారు చేసిందని ఆయన తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు సరిత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని స్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : షేక్‌పేట డివిజన్‌లో 200మంది షేక్‌పేట డివిజన్‌కు చెందిన యువకులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి చరిత్ర సృష్టించబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్, అహ్మద్, తన్ను ఖాన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బీదల కోసం 3కోట్ల 25లక్షలతో మల్టీ పర్పస్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం..** రహమత్‌నగర్ డివిజన్‌లోని హెచ్ఎఫ్ నగర్‌లో 325 లక్షల వ్యయంతో నిర్మించబడిన మల్టీ పర్పస్ కన్వెన్షన్ హాల్‌ను సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ పేదల కోసం ఏసి ఫంక్షన్ హాల్‌ను కట్టించడం జరిగిందని, అతి త్వరలోనే పూర్తి హంగులతో ఫంక్షన్ హాల్‌ను అన్ని రకాల శుభకార్యాలకు ఉచితంగా వాడుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ సిటీలో ఇంతపెద్ద ఫంక్షన్ హాల్స్ ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా కట్టించడం ఒక్క దమ్మున్న కెసిఆర్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి, డివిజన్ నాయకులు నజీర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు**

ధర్నాచౌక్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంటిజెన్స్ వర్కర్లకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంటిజెన్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో 30, 40 సంవత్సరాలుగా కాంటిజెన్స్ వర్కర్లు, ఇతర కార్మికులు తక్కువ వేతనాలకే పనిచేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంటిజెన్స్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు కానీ నేటి వరకు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, అందరినీ పర్మినెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ సత్యసాగర్, నాయకులు కే.శ్యాంరావు, వడ్ల సాయికృష్ణ, యాదగిరి, మరోజు, సునీల్, రవి, రాజామణి పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న సత్యనారాయణ

## డ్వాక్రా మహిళలకు అక్షరాస్యత, ఆడపిల్లల హక్కులపై అవగాహన కార్యక్రమం

**కొల్చారం, అక్టోబర్9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాయతీ, చావిడి ఆవరణలో సోమవారం కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ పార్ట్నర్ ఎన్జీవో కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ ఉద్దేశాలు పరిచయం చేస్తూ నిరక్షరాస్యత లేని దేశంగా గుర్తింపు రావాలంటే గ్రామస్థాయి నుండి ప్రతి మహిళ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపిస్తూ ఇతర కుటుంబాలకు చదువుల వల్ల ఉపయోగాలు తెలియజేయాలన్నారు. మన గ్రామాల్లో బడికి దూరం అయిన పిల్లలను గుర్తించి పాఠశాల్లో చేర్పిస్తే నిరక్షరాస్యత లేని దేశం అవుతుంది కావున ప్రతి వ్యక్తి బాధ్యత తీసుకొని గ్రామాన్ని వంద శాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. అ లాగే ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నప్పటికీ మనం మన కుటుంబంలో పిల్లలను సెల్ఫోన్కు దూరం ఉంచుతూ సెల్ఫోన్ వాట్సాప్ డీపీలు, ఇన్స్టాగ్రామ్లో డీపీలు, స్టేటస్లు ఇతర సెల్ఫోన్ యాప్లలో ఆడపిల్లల ఫోటోలు పెట్టకుండా చూడాలన్నారు. దీనితో కొంత వరకు మనలో మన కుటుంబంలో మార్పు తెచ్చుకున్న వాళ్లం అవుతామన్నారు. సమాజానికి ఆడపిల్లలు ముఖ్యం అని, ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లల హక్కులను కాపాడండి అంటూ, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయొద్దు అంటూ మహిళలతో ఉయ్యాల పాటల ద్వారా మహిళలతో బతుమ్మ ఆడించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు శాంత, సీఏ సంతోషి, సావిత్రి, దుర్గమ్మ, కవిత, లక్ష్మీ, రాణి, సౌమ్య, భారతమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ చేయాలని ఆమరణ నిరాహార దీక్ష

**అల్లాదుర్గం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని 45 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభు త్వం స్పందించడం లేదని పాలకులు స్పందించేదాకా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు జేపీసీ నాయకులు కంచరి బ్రహ్మం తెలిపారు. సోమవారం నుండి ఆయన దీక్ష ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం సబ్ డివిజన్లో ఇప్పటివరకు ఏర్పాటు చేయని ఎస్టివో వెంటనే ప్రారంభించాలని, పేద విద్యార్థుల కోసం మంజూరైన గురుకుల పాఠశాల ఈ ప్రాంతంలో వెంటనే ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి వంద పడకల ఆసుపత్రిగా చేయాలని, కోరారు. ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెను కబాటుకు గురైందని పాలకులు ప్రాంతాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45 రోజులుగా దీక్షలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం అన్యాయమని, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం తాను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని, ఇప్పటికైనా పాలకులు అల్లాదుర్గం మంజూరైన కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ వెంటనే అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు కాల రాములు, సంగ య్య, మూస కరిముల్లా, లక్ష్మణ్, మంజునాయక్, సంగమేశ్వర్, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

### -మరొకరికి తీవ్ర గాయాలు

**కొల్చారం, అక్టోబర్8 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం, కారు ఢీకొని యువకుడు మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారు హనుమాన్ బండల్ వద్ద జరిగింది. ఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ మహమ్మద్ గౌస్, మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మెదక్ పట్టణంలోని కోలిగడ్డకు చెందిన టేక్మాల్ నరేష్(32), అతని స్నేహితుడు బీమరి ఉదయ్లు ఏడుపాయల్లో దావత్కు వచ్చారు. ఏడుపాయల్లో దావత్ ముగించుకొని తిరిగి రాత్రి 8 గంటలకు మెదక్కి వెళ్తుండగా పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై హనుమాన్ బండల్ దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న కారు (నెంబర్ టీఎస్ 11 ఈఎస్ 00006) డ్రైవర్ అతివేతంగా, అజాగ్రత్తగా నడిపి నరేష్ నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని (నెంబర్ టీఎస్ 35. 3799) ఢీకొనగా ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే మెదక్ రష్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ టేక్మాల్ నరేష్ మరణించాడు. బీమరి ఉదయ్కు మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్కు తరలించారు. మృతుని తండ్రి టేక్మాల్ శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

## ఎన్నికల షెడ్యూల్ విడుదల

### రాజుకోనున్న ఎన్నికల వేడి

### - పర్యటిస్తున్న బిఆర్ఎస్ నేతలు

### - ఖరారు కానీ కాంగ్రెస్, బిజెపి టికెట్లు

### - ఎదురు చూస్తున్న ఆశావాహులు

### - ఎన్నికల ఏర్పాట్లలో నిమ్మగ్నమైన అధికారులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లాలోని నాలుగు నియో జకవర్గాలలో ఎన్నికల వేడి రాజుకోనుంది. ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే వస్తుందని ఎదురు చూస్తున్న తరు ణంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు సోమవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో రాజకీయ నాయ కులు ఎన్నికల ప్రచార బరిలోకి దిగడానికి సర్వం సిద్దం చేసుకుంటుండగా అధికారులు ఎన్నిల ఏర్పాట్లలో నిమగ్న మయ్యే పనిలో ఉన్నారు. నవంబరు 3 నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభమై 10న ముగిస్తుంది. 30 ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న ఫలితాలు వెలబడనున్నాయి. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియో జకవర్గాలలో ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థులను అ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలలో మంత్రి హరీష్ రావు ఇప్పటికే పలు మార్లు పర్యటించి అయా నియో జకవర్గాలలో ఎన్నికల ప్రచారానికి తెరలేపారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్కుమార్ సైతం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపి ప్రభాకర్రెడ్డి సైతం ఎన్నికల ప్రచారానికి తెర లేపారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్రావు సైతం నియో జకవర్గలో ఎన్నికల ప్రచారానికి తెర లేపి విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు పులిస్టాప్ పడింది. నిన్నమొన్నటి దాక అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పేరిట విస్తృతంగా మంత్రి హరీష్రావు జిల్లాతో పాటు తన నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాలు, శ ంకుస్థా పనలకు పులిస్టాప్ పడడంతో ఇక నుంచి ఎన్నికల ప్రచారం లోకి నేరుగా దిగడానికి రంగం సిద్దం చేసుకుంటున్నారు. కాగా కాంగ్రెస్, బిజెపి అధిష్టానాలు నేటి కూడా అభ్యర్థు లను ప్రకటించకపోవడంతో ఆశావహులు టికెట్ల కోసం ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. మొత్తం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లాలో రాజకీయ వేడి రాజుకోనుంది.



రిజర్వాయర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి

## అమీన్పూర్ ప్రజలకు నీటి కష్టాలకు ఇక చెల్లు

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి

**అమీన్పూర్, అక్టోబర్9 ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 24 కాలనీల్లో ప్రతి ఇంటికి శుద్ధి చేసిన రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 100 కోట్ల రూపాలయ అంచనా వ్యయంతో 10 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో 5 భారీ రిజర్వాయర్లు నిర్మించడం జరిగిందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి అన్నారు. సోమవారం అమీన్పూర్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, బీరంగూడ గుట్టపైన 22 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మూడు రిజర్వాయర్లను స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అనంతరం చక్రపురి కాలనీలో 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, బంధంకొమ్ము నుండి అమీన్పూర్ వరకు రహదారి విస్తరణలో భాగంగా 4 కోట్ల 80 లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులతో చేపడుతున్న విద్యుత్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వాణి నగర్ కాలనీలో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న యూజీడీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మనిషి బ్రతికేందుకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ అనే మహత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడు అయ్యాడన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో బిందెడు మంచినీటి కోసం వేల రూపాయలు ఖర్చు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసే పరిస్థితులు ఉండేవని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం అమీన్పూర్ మున్సిపాలిటీఏని ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికబద్ధంగా మున్సిపల్ వ్యాప్తంగా ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించిన ఘతన బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. నవంబర్ చివరివారంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని, జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బీరంగూడ గోశాల ఎదట విద్యాభారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన సరస్వతి విద్యాపీఠం పాఠశాల భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్ శాఖ డీఈ రమేష్చంద్ర, హెచ్ఎండబ్ల్యూఎస్ సీజీఎం ఎధర్, జీఎం నారాయణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ బాల్రెడ్డి, సీనియర్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి : ఎంపిపి

**కొమురవెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎంపిపి తలారి కీర్తన అన్నారు. మండల పరిధిలోని మరిముచ్చాల గ్రామంలో సోమవారం ఎంపిపి నిధులు రూ. 3 లక్షల సీసీ రోడ్డు, సీడీపీ నిధులు రూ. 5 లక్షలు, డిఎఫ్టి నిధులు రూ.2,70,000లతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ. 5 లక్షలతో బుడగ జంగాల కమిటీ హాల్ నిర్మాణ పనులను శ ంకుస్థాపన చేశారు. అలాగే గౌరాయిపల్లిలో ఎంపిపి నిధులు రూ. 3 లక్షల సీసీ రోడ్డు, రూ. లక్ష అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ తిరిగి మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన బిఆర్ఎస్ సర్కారుకు మరో సారి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు బోడిగం పద్మ కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి

**బెజ్జంకి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ అనంతరం రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు నూతన హంగులతో రూపుద్దిద్దుకున్నాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాయిపల్లి, బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను, తోటపల్లి హరీష్రావు కాలనీలో ఓపెన్ జిమ్లను ప్రారంభించారు. అనంతరం తోటపల్లిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సిఎం కెసిఆర్ అమలు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, బీటి రోడ్లు, కుల సంఘాలు, మహిళా సంఘాల భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కొత్త బిచ్చగాళ్లు వస్తారని వారి మాయ మాటలు నమ్మి మోసపొవద్దన్నారు. వీరాపూర్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన స్వంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన శ్రీనివాస్రెడ్డి ఎమ్మెల్యే శాలువాతె సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు నిర్మల, కవిత, చంద్రకళ, లింగారెడ్డి, తిరుపతి, అనితరావు, నర్సింగరావు, పద్మ, లక్ష్మీ, మహిపాల్రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్గుప్తా, శ్రీనివాస్రావు, దీటీ రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ప్రజాప్రతినిధులు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్పల్లి, పొన్నాల, కిష్టసాగర్ గ్రామాలలో సోమవారం ప్రజాప్రతినిధులు అయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామ పంచాయతీ భవనం, ఫంక్షన్ హాల్ నిర్మాణం, మురికి కాల్వలు, సీసీ రోడ్లు, తారు రోడ్లు, వీధి దీపాలు, పోర్లైన్ రోడ్డు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయా కార్యక్రమాలలో సర్పంచ్లు రవీందర్గౌడ్, తన్నీరు రేణుక శ్రీనివాస్, భూసాని రాజయ్య, వైఎస్ ఎంపిపి అల్లం ఎల్లం, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు సిద్దరబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి మమత యాదగిరి, స్రవంతి ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు ఎద్దు యాదగిరి, భూసాని శ్రీనివాస్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో మంత్రి హరీష్రావు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్రావు ప్రత్యేక చొరవతో అన్ని కార్పోరేట్ అసుపత్రుల్లో పాధ్యాయ, ఉద్యోగులకు హెల్త్ కార్డు ద్వారా ఉచిత వైద్యం అందించడానికి జీవో విడుదల చేయించారని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. హెల్త్ కార్డు ద్వారా ఉచిత వైద్యం అందించడానికి జీవో జారీ చేయడంతో సోమవారం పిఆర్టియు అధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి మహిళా సమైక్య భవనం వద్ద మంత్రి హరీష్రావును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న అరోగ్య పథకం కల నెరవేరిందన్నారు. హెల్త్ కార్డుల మంజూరు కోసం పిఆర్టియు ఎంతో కృషి చేసిందన్నారు. హెల్త్ కార్డులు మంజూరు చేసిన సిఎం కెసిఅర్, కార్డుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పింగిలి శ్రీపాల్రెడ్డి, బీరెల్లి కమలాకర్రావులకు పిఆర్టియు జిల్లా శాఖ పక్షన కృతజ ్ఞతలు తెలిపినట్లు వారు వివరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ, అస లక్ష్మణ్, పురుమాండ్ల రవీందర్రెడ్డి, అధికం పవన్కుమార్, కత్తుల బాపురెడ్డి, బెంజరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్రావును సత్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్న పిఆర్టియు నాయకులు



రాజీనామా వివరాలను వెల్లడిస్తున్న మామిళ్ల ఆంజనేయులు

## కాంగ్రెస్కు మామిళ్ల ఆంజనేయులు రాజీనామా

**మెదక్ అర్బన్, అక్టోబర్9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్థానికంగా పదిహేను సంవత్సరాలుగా అహర్నిషలు కష్టపడుతున్న నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా న్నిగాక మొన్న వచ్చిన ఖరీదైన ఇతర పార్టీల నాయకులకే పట్టం కడుదుందని, తమను వంచించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీలో ఇమడలేకనే తన టీపీసీసీ కోఆప్షన్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు 5వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాజకీయంగా నష్టపోయి పదేళ్ల పాటు నియోజకవర్గంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన పార్టీకి తోడుగా నీడగా ఉంటూ, కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను పార్టీ విస్మరించిందని, తీవ్ర మనస్తాపానికి గురైన తాము పార్టీలో ఇమడలేక తప్పని పరిస్థితుల్లో రాజీనామా చేయవలసి వచ్చిందన్నారు. గల్లీలో ఉండే కాంగ్రెస్ ఓట్లను ఢిల్లీలో ఉండే నాయకులు నోట్లుగా మార్చుకుంటున్నారని, మెదక్ నియోజకవర్గంలో కరుడు గట్టిన కాంగ్రెస్ నాయకుల కష్టాన్ని అంగట్లో అమ్ముకుంటున్నారని, ఎలాంటి రాజకీయ అనుభవం లేని యువకుడికి అసెంబ్లీ టికెట్ను కేటాయించడం మెదక్ అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ నాయకుల నోట్లో మట్టికొట్టడమే అన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో ఆ యువకునికి టికెట్ కేటాయించే సమయంలో నియోజకవ్గంలోని ఏడు మండలాల్లో కనీసం మండలానికి పది మంది చొప్పున కార్యకర్తలను గానీ, నాయకులను గానీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తమ మనసును నొప్పించిందన్నారు. పై విషయాలన్నీ మెదక్ శాసన సభ నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదలకు అవరోధాలుగా మారినట్లు, పార్టీని కాపాడుకోలేని పరిస్థితుల్లో తాము చేష్టలోడుతూ నిల్చుండలేక పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. గడిచిన 15 సంవత్సరాల్లో తనకు అండగా ఉండి సహకరించిన కార్యకర్తలందరికీ, తన వార్డు ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఉండి అనుక్షణం అందుబాటులో ఉంటానన్నారు. ఈ సమావేశంలో మదూరు చంద్రాగౌడ్, శ్యాంసుందర్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్లో ఎమ్మెల్యే మదన్రెడ్డి సుడిగాలి పర్యటన



నూతనంగా నిర్మిస్తున్న మున్సిఫల్ భవనాన్నిప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్రెడ్డి

**నర్సాపూర్, అక్టోబర్ 9.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. ఈసందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని పలు అభివృద్ధి పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంబిచారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న మున్సిఫల్ భవనాన్ని, గ్రంథాలయ భవనం, నర్సాపూర్ బస్టాండ్ లో నిర్మించిన మరుగుదొడ్లు, నర్సాపూర్ చెరువులోని దోభిఘాట్ల నిర్మాణాల వంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మదన్రెడ్డి చేతుల మీదుగా పూజలు నిర్వహించి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, మున్సిఫల్ కమీషనర్ వెంకట్గోపాల్, నర్సాపూర్ మున్సిఫల్ కౌన్సిలర్ గోద రాజేందర్, రాంచందర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు పంబళ్ళ బిక్షపతి, కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, శివ్వంపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు

**నర్సాపూర్, అక్టోబర్ 9.ప్రభాతవార్త:** నర్సాపూర్ హైద్రాబాద్ వెళ్ళె ప్రధాన రహదారిలో గల ఆర్బన్ పార్క్ సమీపంలో కొండాపూర్ హనుమాన్ ఆలయం వద్ద ఎదురెదురుగా వచ్చి బోటార్ బైక్ ను ఐషర్ బస్ ఢీ కొనగా బైక్ పై వెళ్తున్న మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన ఎరుకలి దుర్గాప్రసాద్ (19) మృతి చెందాడు, ప్రామందో మృతి చెందిన మృతుడు దుర్గాప్రసాద్ కుటుంబానికి న్యాయం చేయాలంటు రుస్తుంపేట గ్రామస్తులు నర్సాపూర్ ఐబి బస్టాండ్ రోడ్డులో ధర్యా నిర్వహించారు. ఈసందర్భంగా మృతి చెందిన దుర్గా ప్రసాద్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు నినాదాలు చేపి రోడ్డు భైఠాయించారు. ప్రమాదానికి కారణమైన ఐషర్ బస్ యజమాని , డ్రైవర్ల పై చట్టరిత్యా చర్యలు తీసుకొని మృతుడి కుటంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ క్రమంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే మదన్రెడ్డి ఈ విషయాన్ని తెలుసుకొని బాదితులను పరామర్శించి విషయాన్ని తెలుసుకున్నారు. అక్కడే సిఐ షేక్ లాల్ మధార్ తన సిబ్బందితో ఆందోళన కారులను అదుపుచేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్రెడ్డి కలుగ జేసుకొని ప్రమాదానికి కారుకులైన వారి బస్ యజమానికి ఫోన్ చేసి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు. అంతేగాక సిఐ షేక్లాల్ మదార్ సైతం మృతుడు దుర్గా ప్రసాద్ కుటుంబానికి తప్పకుండా న్యాయం చేయిస్తామంటు తెలుపడంతో ఆందోళన కారులు తమ దర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రుస్తుంపేట గ్రామ సర్పంచ్ విజయభాస్కర్రాజు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు

## బస్సు బైక్ను ఢీ కొని ఒకరి మృతి

### మరొకరికి గాయాలు

**నర్సాపూర్, అక్టోబర్ 9.ప్రభాతవార్త:** ఐషర్ బస్ బైక్కు ఢీ కొనగా ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన నర్సాపూర్ సమీపంలోని నర్సాపూర్ హైద్రాబాద్ ప్రధాన రహదారిలోని ఆర్బన్ పార్క్ సమీపంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రయాద సంఘటన వివరాలు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం వివరాలుఇలా వున్నాయి.... నర్సాపూర్ మండలంలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన ఎరుకలినర్సింలు కుమారుడు ఎరుకలి దుర్గా ప్రసాద్ (19) బొంతపల్లిలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడని తెలిపారు. రోజుమాదిరిగానే ఈ రోజు కూడ తన స్వంత మోటార్ బైక్ పై వెళ్లాడని తెలిపారు. కాగా నర్సాపూర్లో అదే కంపెనీలో పని చేస్తున్న నరాయాణాపూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడిని వెనకాల కేర్చోబెట్టుని నర్సాపూర్ నుండి బొంతపల్లి లోని కంపెనీకి బయిలు దేరారాని తెలిపారు. ఈక్రమంలో నర్సాపూర్ అడవీ ప్రాంతంలోని ఆర్బన్ పార్కు సమీపంలోని కొండాపూర్ హనుమాన్ ఆలయం వద్దకు రాగానే ఎదురుగా వేగంగా వస్తున్న ఐషర్ బస్ వీరి మోటార్ బైక్ ను ఢీ కొట్టినట్లు తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ కు తలకు, కాళ్ళకు, చేతులకు తీవ్రమైనా గాయాలు కాగా ప్రశాంత్ కు స్వల్పగాయాలైనట్లు తెలిపారు. ఈ విషయం దుర్గాప్రసాద్ కుటంభ సభ్యులకు తెలువగా సంఘటన స్థలానికి వచ్చి గాయ పడిన వారిని నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ డాక్టర్లు పరీక్షించిన అనంతనర దుర్గాప్రసాద్ ను మేరుగైన చికిత్సకోసం సూరారాం లోని ఆసుపత్రికి తరిలించగా అక్కడి డాక్టర్లు పరీక్షించి దుర్గాప్రసాద్ మృతి చెందినట్లు తెలిపారని చెప్పారు. కాగా స్వల్పంగా గాయపడిన ప్రశాంత్ను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి నర్సింలు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న సర్పంచ బిక్షపతి

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

### ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

**చేర్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాల మండలం వీరన్నపేట, రాంపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఎంజిఎన్ఆర్ఈజిఏ నిధులతో వీరన్నపేట గ్రామంలో రూ.10లక్షలు, రాంపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.12లక్షల వ్యాయంతో ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమాల్లో వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి, గ్రామ ఎంపిటిసి శివశంకర్, రాంపురం గ్రామ సర్పంచ్ తివారి దినేష్, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి ఆయా గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్కు సన్మానం



డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

**చేర్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా పూర్తి భాద్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ను కళాశాల అధ్యాపకులు సోమవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్లోని బేగంపేట మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ ప్రొఫెసర్గా పనిచేసిన డాక్టర్ కే. ప్రణీత పదోన్నతిపై ఈనెల 6న చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాద్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఎఫ్ఏసిగా పని చేసిన హేమలతకు ఉన్నతాధికారులు ప్రస్తుతం ఎలాంటి భాధ్యతలు అప్పగించకపోవడంతో అధ్యాపకురాలిగా కొనసాగించాల్సిందేనని తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**రాయపోల్, అక్టోబర్9 ప్రభాతవార్త**

రాయపోల్ మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్రావులు కలిసి ప్రారంభించారు. రాయపోల్ మండల పరిధి లోని ఎల్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని, వడ్డేపల్లిలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా నిర్మించిన వివిధ గదులతో పాటు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని అలాగే ఎస్సీకమ్యూనిటీ భవనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్కల్ గ్రామ సర్పంచ్ శ్యామలకుమార్, వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, బిజెపి మండల అధ్యక్షులు వెంకట్గౌడ్, వివిధ పార్టీల సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాజాగౌడ్, మంకిడి స్వామి, ఇప్ప దయాకర్, శ్రీనివాస్గుప్తా, రేకుల మున్నా, చీరంజివి, గజ్వేల్ రాంచంద్రం, నీల స్వామి, తీగుళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**జగదేవ్పూర్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రమైన జగదేవ్పూర్లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన స్థానిక నాయకులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని, ప్రతి గ్రామంలో మత్స్యకారుల సొసైటీలు ఏర్పాటుచేసి ముదిరాజ్లకు సభ్యత్వం కల్పించి ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సిఎం కెసిఆర్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రచర్ల నరేష్, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారుడు రాగుల బలరాం ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో పిఏసిఎస్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

**వర్గల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గౌరారం వద్ద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను సోమవారం డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, జెడ్పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, స్థానిక సర్పంచ్ వినోద నర్సింహ్మారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మంజుల రవీందర్రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్రెడ్డి, మండల రైతుబంధు చైర్మన్ పాశం శ్రీనివాస్రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టి దేవేందర్రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిసిసిబి ఆధ్వర్యంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలతో పాటు గృహ, బంగారు, వాహన, విద్యా రుణాలు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే డిసిసిబి బ్యాంకులో తక్కువ వడ్డీతో రైతులకు రుణాలు అందజేస్తుండగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు పంట రుణమాఫీ వర్తింపజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కడపల బాల్రెడ్డి, డిసిసిబి బ్యాంకు మేనేజర్ నర్సింహ్మారెడ్డి, పిఏసిఎస్ సెక్రటరీ జితేందర్రెడ్డి పాల్గొన్నారు.



పిఏసిఎస్ షాపింగ్ కాంప్లెక్స్ను ప్రారంభిస్తున్న డిసిసిబి చైర్మన్ దేవేందర్రెడ్డి

# ఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటు చేయాలి

**మంజీరా జిల్లా సాధన సమితి డిమాండ్**


మాట్లాడుతున్న రహీమ్ పండరి అశోక్‌కుమార్

**నారాయణఖేడ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటు చేయాలని అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్‌రహీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి, మంజీరా జిల్లా సాధన సమితి అధ్యక్షుడు తోర్నాల్ అశోక్‌కుమార్, జిల్లా కన్వీనర్ జీ. మల్లయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణఖేడ్‌ను మంజీరా జిల్లాగా ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నారాయణఖేడ్ నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపుగా 90 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. 18 మండలాలతో నారాయణఖేడ్‌ను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు అభివృద్ధి జరుగుతుందన్నారు. కామారెడ్డి, జిల్లా పెద్ద కోడుపుకల్,పిట్లం, నిజాంసాగర్, మెదక్‌జిల్లాలోని అల్లాదుర్గం,రేగోడు, పెద్దశంకరంపేట, అందోలు తాలుకాలోని వట్‌పల్లి, రాయికోడు, జహీరాబాద్‌తాలుకా నుంచి న్యాల్‌కల్, నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి మనూరు, నాగల్‌గిద్దా, సిర్గాపూర్, కల్హేర్, కంగ్టి, నిజాంపేట, తడ్కల్, నారాయణఖేడ్ మండలాలతో కూడిన 18 మండలాల కంటే ఎక్కువ నారాయణఖేడ్ మంజీరా జిల్లాకు అనుకూలంగా ఉన్నాయన్నారు. అన్ని పార్టీల నాయకులు కలిసికట్టుగా ఉండి నారాయణఖేడ్‌ను మంజీరా జిల్లాను ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎలాంటి ప్రాజెక్టులు లేకపోవడంతో ఇక్కడి ప్రాంత ప్రజలు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలసలు వెళతారని చెప్పారు. ఎన్నికల ముందు నాయకులు ఎందరో వచ్చి నారాయణఖేడ్ ప్రాంతంలోఫ్యాక్టరీలు వేయిస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప ఒక కంపెనీ కడా వేయలేదని వారు ఏద్దేవా చేశారు. ఇక్కడ జిల్లాను ఏర్పాటు చేస్తే మరింతగాను అభివృద్ధి జరిగే అవకాశాలుఉన్నాయని వారన్నారు.

ఇక్కడ జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తే జిల్లా కార్యాలయంలో 38 శాఖలతో ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంద న్నారు. ఈ ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని కులాల వారు పోరాడతామని నారాయణఖేడ్ ప్రాం తాన్ని జిల్లా కేంద్రం కోసం పోరాటం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో శంకర్, ప్రసాద్, అశోక్, బీంసేన, ర్యాకల్ నారాయణ, సామేల్, సాధన సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## కాకతీయనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**రామచంద్రాపురం, అక్టోబరు 9,ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో మెదక్ స్టీల్ వెనుకాల కాకతీయ నగర్ పార్కు ముందు సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజ చేసి పనుల నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన బస్తీ దర్శన్‌కాలనీలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కాలనీ వాసులు వినతి చేశారని, కాలనీవాసుల కోరిక మేరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 40లక్షలు మంజూరు చేయించి సోమవారం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.కాలనీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరయినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు మంజూరు కానున్నాయని కాలనీ వాసులకు కార్పొరేటర్ వివరించారు. కాలనీ అభ్యున్నతికి సహకరిస్తున్న కార్పొరేటర్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసి ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర బాబు, సంజీవరెడ్డి, జిలాని ప్రతాప్‌రెడ్డ, సలీం, శంకర్ నాయక్, సిఎం మల్లేష్, రాములు, ఉమామహేశ్వర్, వెంకట్‌రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం


సురారం గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం

**సదాశివపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని సూరారం గ్రామ గౌడ సంఘం కార్యవర్గాన్ని సోమవారం గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద నరసింహగౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా జి రాజయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా పెదనద నారాయణగౌడ్, డైరెక్టర్లుగా ప్రశణ్‌గౌడ్, ఎస్ ప్రసాద్ గౌడ్, జి యాదయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. సంఘం అభ్యున్నతికి తమ వంతు సహకారం అందచేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా హామి చేసింది. కార్యక్రమంలో సంఘం నాయకులు కోవురి రఘు గౌడ్, కాశీగౌడ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం

**రామచంద్రాపురం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం స్ప్రెడ్స్ శక్తి సదన్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావోలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని మానసిక వైద్య నిపుణులు జయశ్రీ హాజరై ఆరోగ్యంపై వివరించారు. మానసిన అనారోగ్యానికి దారి తీసేకారణాలు, మానసిక సమస్యల గురించి మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎంపవర్‌మెంట్ ఫర్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పల్లవి, శక్తి సదన్ ఇంచార్జి సుజాతలు మహిళలు, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ విశాల, శక్తి సదన్ సభ్యులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని బయటకు తీయాలి : డిఇవో


పాపన్నపేట ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న డీఈఓ రాధా కిషన్

**పాపన్నపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని బయటు తీయాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, డిఈఓ రాధాకిషన్ అన్నారు. సోమవారం పాపన్నపేట, యూసుఫ్‌పేట గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పరిక్షలు పూర్తికాగానే జవాబు పత్రాలను విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ సౌకర్యం ఉందా అని ఆరా తీశారు. పాఠశాలలో కొనసాగుతున్న సమ్మేటివ్ వన్ పరీక్షలను తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో ఏయంఓ సుదర్శన మూర్తి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పాఠశాల సిబ్బంది సిహెచ్ వెంకటేశం, చంద్రమోహన్, ప్రవీణ్, శశికుమార్, వీరేశం, నరేందర్, వేణుగోపాల్, యశోధా, సుకన్య, జరీనా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మేరా మిట్టి మేరా దేశ్


సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు సంగారెడ్డి అసెంబ్లి కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో సోమవారం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని బైపాస్ దుర్గామాత ఆలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు జాతీయ జండాలను చేతపట్టుకుని నియోజకవర్గంలోని ఆయా మండలాలు, పట్టణాలు, బూత్‌ల నుంచి కలశాలలో సేకరించిన మట్టిని దేశ రాజదాని ఢిల్లీకి అమృత్ స్థూపం నిర్మించడానికి పంపనున్నట్లు పార్టీ అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాణిక్‌రావు, మనుమంత్‌రెడ్డి, పులిమామిడి రాజు, కొండాపురం జగన్, పాపయ్య, శ్రీనివాస్, రవి శంకర్, అంబదాస్ వేమారెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సారెడ్డి, పెంటాగౌడ్, మురళీదర్‌రెడ్డి, నాయికోటి రమేష్, సుధాకర్, ఎల్లన్న, సాయి, రణదీర్‌రెడ్డి, అంబాదాస్ చిన్నా పటేల్, నల్ల నరసింహారెడ్డి, మీనా గౌడ్, అనిత, లక్ష్మి, సూర్యనాయక్, పవన్, ప్రవీణ్, యాదవ్, ఆదిత్య, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ప్రొసిడింగ్ పత్రాలను ఎంపిపి బాలేశంగౌడ్, ఎంపిటిసి కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద వారికి ఇంటి నిర్మాణంలో ఆర్థికంగా చేయూతనిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని అన్నారు. పేద వాళ్ళ సొంతింటి కల సాకారం నెరవేర్చిన గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, వార్డు సభ్యులు భవాని చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు రాజు, చంద్రం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


సీసీ రహదారిని ప్రారంభిస్తున్న సర్పంచి లక్ష్మీ

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధి మల్లుపల్లిలో సోమవారం సర్పంచి లక్ష్మి సీసీ రహదారి పనులను ప్రారంభించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే మౌలిక వసతుల కల్పన


మాట్లాడుతున్న పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా బిఆర్ఎస్ పాలన సాగిందని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 15లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని, ఖాజాపూర్, శాలిపేట, ఎస్ కొండాపూర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, శాలిపేటలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి 5లక్షలు ఖాజాపూర్, సూరారంలో కబ్రిస్తాన్ ప్రహరిగోడ నిర్మాణానికి 5లక్షలు, గవ్వలపల్లి గిరిజన తండాకు బీటీరోడ్డు నిర్మాణానికి కోటి 16 లక్షల రుపాయలు, ఖాజాపూర్, కామారం గవ్వలపల్లి గిరిజన తండాలకు సీసీ రోడ్ల నిర్మా ణానికి 10లక్షల చోప్పున, మొత్తం ఆరుకోట్ల 90 లక్షల రుపాయల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్, పోచయ్య, నాయకులు సత్యగౌడ్, సిద్దిరాంలు, లాలు నాయక్ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే


వడ్డేపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు కలిసి ప్రారంభించారు. ఎల్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని,వడ్డేపల్లిలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా నిర్మించిన వివిధ గదులతో పాటు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని అలాగే ఎస్సీ కమ్యూనిటీ భవనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్కల్ గ్రామ సర్పంచ్ శ్యామలకుమార్, వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, బిజెపి మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్, వివిధ పార్టీల సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాజాగౌడ్, మంకిడి స్వామి, ఇప్ప దయాకర్, శ్రీనివాస్‌గుప్తా, రేకుల మున్నా, చీరంజివి, గజ్వేల్ రాంచంద్రం, నీల స్వామి, తీగుళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ఆర్. వెంకటాపూర్ గ్రామంలో అనారోగ్యంతో రాచపల్లి సుందరవ్వ (80) మృతిచెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త వెంకుగారి రాజిరెడ్డి ఆకుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అలాగే నిన్న రాత్రి ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి చనిపోయిన దీక్షిత్(6) కుటుంబాన్ని పరామర్శించి పదివేలరూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకాన్ని పరిశీలించిన డిఈఓ

**మర్కుక్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన విద్యార్థులకు అల్పాహార పథకంను మండలకేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేసిన ఉప్మా, టమాటో పచ్చడిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యపై దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఐసిడిఎస్ అధికారిని వెంకటరత్నం, ఉపాధ్యాయులు భూజాత, రమేష్, వందన, పద్మారెడ్డి, నాగేశ్వరరావు, విద్యాధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రమణారావు, సంతోష, రజిని, సిద్దయ్య, వెంకటేశ్వర్లు, భ్రమరాంబ, పికిఓటి రజనీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి


శాలిపేటలో నీటి ట్యాంకు నుండి వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

## భగీరథ నీటి వృధా

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధి శాలీపేట గ్రామంలో ట్యాంకు నిండినా ఎవరూ మోటారును ఆపకపోవడంతో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుందని గ్రామస్తులు తెలిపారు. నీరు వృధాగా పోకుండా పశువు కోసం నీటి తోట్టిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## కుల సంఘాల అభివృద్ధికి కెసిఆర్ కృషి

**ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్**


లైబ్రరీ అండ్ యూత్ బిల్డింగ్‌కు భూమి పూజ చేసిన నాయకులు

**కొండపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** కుల సంఘాలను ప్రోత్సహిస్తు వారిని అభివృద్ధి పథంలో నడపడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నడని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ దేవి రవీందర్‌తో కలిసి లైబ్రరీ అండ్ యూత్ బిల్డింగ్‌కు, గౌడ సంఘం భవనంకు, ముద్దిరాజు సంఘం భవనాలకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాలు బలోపేతమై ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. గ్రామంలోని విద్యార్థులు తమ సమయన్ని వృధా చేయకుండా లైబ్రరీకి ప్రతిరోజు వెళ్లి పేపర్లు చదువుతు, పోటీ పరీక్షలకు సిద్దం కావాలని సూచించారు. లైబ్రరీలను సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి ఉద్యోగాలనైన సాధించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ నాయకులు కొల సద్గుణ, నూనె కుమార్, చింతల సాయిబాబా, ర్యాగల్ల దుర్గయ్య, కనకసేన, బాల బ్రహ్మం, వంగ శ్రీనివాస్, సున్నం భాస్కర్, దర్గయ్య, కనకయ్య, సైలాబ్, లింగం, కొల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు : ఎమ్మెల్సీ


బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**కొండపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మాత్‌పల్లిలో సర్పంచ్ బచ్చలి మహిపాల్ ఆధ్వర్యంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌తో కలిసి గృహలక్ష్మి ప్రోసిడింగ్స్, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ॥ 3 లక్షలు ఇస్తుందన్నారు. మతాలతో సంబంధం లేకుండా అన్ని మతాల వారికి వారి వారి పండుగలకు బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తున్నడని వివరించారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం కోసం మరోసారి సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నుండి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, మామిడి కృష్ణ, ఉప సర్పంచ్ బట్టు లక్ష్మి నర్సింహ్మారెడ్డి, ఆశా వర్కర్ లావణ్య, అంగన్‌వాడి టీచర్లు కనకవ్వ, మంజుల, పీల్డ్ అసిస్టెంట్, సిఏ, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**అక్కన్నపేట, అక్టోబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం అనారోగ్యంతతో దోరం కొమురవ్వ అనే మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం అధ్యక్షులు ధరావత్ తిరుపతినాయక్ పరామర్శించి వారి కుటుంబానికి ఐదువేల రూపాయలను అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు అర్జున్‌నాయక్,ధరావత్ లింగ్యానాయక్,భీక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సూచించారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన నిర్వహించగా వారిని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లు కలిసి ఎటువంటి అపోహలు వద్దని, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, కొన్ని అనివార్య కారణాల వల్ల డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పంపిణీ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, గతంలో అధికారుల ముందు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, వారికి ఖచ్చితంగా డబుల్ బెడ్‌రూం అందజేస్తామన్నారు. ఇట్టి విషయంపై మరోసారి జిల్లా కలెక్టర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్ళి త్వరగా న్యాయం జరిగేవిధంగా చూస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు అపోహలకు గురికావద్దన్నారు. వారితో పాటు కౌన్సిలర్ పంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు నచ్చజెప్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


చల్లగిద్దా తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## సిఎం కెసిఆర్‌తోనే ఖేడ్‌కు మహార్దశ: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్‌తోనే నారాయణఖేడ్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలం ర్యాకల్, తుర్కాపల్లి, తుర్కాపల్లితండా, చల్లగిద్దా తండాలో నూతనంగా నిర్మించిన ఎస్‌డీఎఫ్ రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని, రూ.35 లక్షల ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి తండాకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటిని అందిస్తున్న ఘనత బిఆర్ఎస్‌దేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల రమేష్ చౌహన్, ఎంపీపీ చాందీబాయి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను విమర్శించడం కాంగ్రెస్‌కు తగదు


మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసిలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని రాష్ట్ర రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు కొల్లూరు రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రజక సంఘం నాయకులతో కలిసి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కొందరు రజకులు రజకులపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మోడ్రన్ దోబిఘాట్లు నిర్మించి అవసరమైన మౌలిక వసతులు కల్పించి విశ్రాంతి గదులను సైతం ఏర్పాటు చేసిన ఘనత బిఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. జహీరాబాద్ పట్టణంలో 2 కోట్ల రూపాయలతో మోడ్రన్ దోబీఘాట్‌ను నిర్మించారన్నారు. లాండ్రి షాప్‌లకు ఉచిత కరెంటును ఇస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. జహీరాబాద్ పట్టణంలో రజక సంఘం భవనం కోసం స్థలంతో పాట భవన నిర్మాణానికి 20లక్షల రూపాయలు కేటాయించారన్నారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నగరంలోని బొడుప్పల్‌లో రజక భవనం కోసం 3 ఎకరాల స్థలంలో పాటు భవన నిర్మాణానికి 5 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వనపల్లి శివన్న, నాగన్న, మహేష్, సుభాష్, యాదయ్య, శ్యామ్, రాజు, నర్సింలు, చంటి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి ఎస్ఐగా సురేష్

**మునిపల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మునిపల్లి పోలీసు ఠాణా ఎస్ఐగా సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజశేఖర్ పుల్కల్ పోలీసు ఠాణాకు బదిలీపై వెళ్లగా కోహీర్ పోలీసు ఠాణా ఎస్ఐగా సేవలు అందించిన సురేష్ మునిపల్లి ఠాణాకు బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌కు పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## సివిల్ కానిస్టేబుల్‌లను సన్మానించిన రజక సంఘం

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన బసయ్యస్వామి, అఖిల్ కుమార్ రాథోడ్‌లను రజక సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన బసయ్యస్వామి, మండలంలోని సిద్దాపూర్ తండాకు చెందిన అఖిల్ కుమార్ రాథోడ్‌లు కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొల్లూర్ రాజ్‌కుమార్, వనంపల్లి శివన్న, నాగన్న పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సిందే


చిన్నశంకరంపేటలో పరిశ్రమ వద్ద ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు డిమండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పారిశ్రామిక వాడలో ఓ పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించారు. యజమాన్యం స్థానికులకు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, స్థానికులకు పరిశ్రమ లోపలికి కూడ రానివ్వడం లేదన్నారు. వారం రోజుల్లో స్థానికులకు ఉద్యోగాల్లో తిసుకోక పోతే పరిశ్రమ ముట్టడి కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గణేష్ నాయక్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు మూర్తి శంకర్, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు మంజుల, శివలక్ష్మీ, స్వామి, మహేందర్, శ్రీను, నర్రా ఎల్లం మధు, రవీందర్, బాబు, సురేష్, మహేష్, నరేష్, నందు, స్వామి, వినోద్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి జరుగుతుందని, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధి సూరారంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ భారి మెజార్టీతో గెలిపిస్తారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం ఇచ్చి చూడాలన్నారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీ, మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారం గ్రామానికి చెందిన యాదగిరి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపగా సర్పంచి లక్ష్మణ్ బాధిత కుటుంబానికి అందించారు. పాలకవర్గ సభ్యులు ఉన్నారు.